క్లుప్తంగా

సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళం



విరాళం అందజేస్తున్న కుంభం శ్రీనివాస్‌రెడ్డి

మునుగోడు: మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆ గ్రామానికి చెందిన డీసీసీబీ డైరెక్టర్, మునుగోడు పీఏసీఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి రూ.లక్ష విరాళం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కుంభం యాదగిరిరెడ్డి, బొందు రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

రామగిరి (నల్లగొండ): పట్టణంలోని శ్రీనివాస నగర్ కాలనీలో భక్తాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, వార్డు కౌన్సిలర్ కేసాని వేణుగోపాల్‌రెడ్డి, అర్చకులు, కాలనీ ప్రముఖులు పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

చిట్యాల: పిట్టంపల్లి గ్రామంలో శ్రీసీతామాంజనేయస్వామి ఆలయ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా తుమ్మల వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్‌గా అందె మారయ్య యాదవ్, ప్రధానకార్యదర్శిగా సింగిరెడ్డి అనంతరెడ్డి, కోశాధికారిగా సింగిరెడ్డి గోపిరెడ్డి, కార్యదర్శిగా చిర్రగోని వెంకటేష్ యాదవ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

గ్రంథాలయం ప్రారంభం

కనగల్ : జే.డీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జి.యడవల్లిలో గ్రామస్తుల సహకారంతో జాయిన్ ఫర్ డెవలప్‌మెంట్ ఫౌండేషన్, తెలంగాణ కన్వీనర్ కవితరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాళోజీ గ్రంథాలయాన్ని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి ప్రారంభించారు. యడవల్లి యూత్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొరివి శ్రీనివాస్, జే.డీ.ఫౌండేషన్ హైదరాబాద్ కన్వీనర్ కవితరెడ్డి, ఫౌండేషన్ మెంబర్ నాగ మోహన్, యూత్ గౌరవ అధ్యక్షుడు, లైబ్రరీ ఇన్‌చార్జ్ దోటి సైదులు, యూత్ అసోసియేషన్ సభ్యులు బోగరాజు శ్రీను, తొరకొప్పుల శేఖర్, ఎర్రుల స్వాతి రామ్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొరివి శంకర్, మాజీ ఉప సర్పంచ్ పర్సనబోయిన రామకృష్ణ, శివదుర్గ ఫౌండేషన్ చైర్మన్ పర్సనబోయిన వెంకటేష్ పాల్గొన్నారు.

జన జాతర సభను జయప్రదం చేయాలి

నకిరేకల్ : హైదరాబాద్‌లోని తుక్కుగూడలో శనివారం నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ జన జాతర సభను జయప్రదం చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. నకిరేకల్‌లోని తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

మునుగోడు: జన జాతర భారీ బహిరంగ సభకు కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని డీసీసీబీ డైరెక్టర్, మునుగోడు పీఏసీఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి కోరారు. శుక్రవారం మునుగోడులో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ప్రజల కోసం పోరాడే వారిని చట్టసభలకు పంపాలి



మాట్లాడుతున్న సీపీఎం అభ్యర్థి జహంగీర్

నకిరేకల్ : ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే వారిని చట్టసభలకు పంపాలని భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ సీపీఎం అభ్యర్థి ఎండీ జహంగీర్ కోరారు. శుక్రవారం స్థానిక నర్రా రాఘవరెడ్డి భవనంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తనను పార్లమెంటు సభ్యుడిగా గెలిపిస్తే ఆమరణ నిరాహార దీక్ష చేసి మూసీ నదిని శుద్ధీకరణ చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల, జిల్లా కమిటీ సభ్యులు రాచకొండ వెంకట్ గౌడ్, బొజ్జ చిన్న వెంకులు, పట్టణ కార్యదర్శి వంటిపాక వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జహంగీర్‌ను ఎంపీగా గెలిపించండి

చండూరు : నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సీపీఎం అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు. శుక్రవారం చండూరు మండల పరిధిలోని నెర్మట గ్రామంలో ఏర్పాటు చేసిన సీపీఎం సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ సీనియర్ నాయకుడు అంతిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో చండూరు మండల కార్యదర్శి మోగుదాల వెంకటేశం, మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్, ఈరటి వెంకన్న, బుర్కల అంజయ్య గౌడ్, స్వామి, నారపాక శంకర్, కొత్తపల్లి లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి

నల్లగొండ: జిల్లా కేంద్రంలోని మంత్రి కోమటిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, ఎంపీపీ మనిమద్దె సుమన్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, పాశం సంపత్‌రెడ్డి, మాడుగులపల్లి జెడ్పీటీసీ సైదులు, కనగల్ మాజీ జెడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

జెడ్పీ కార్యాలయంలో..

బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా జెడ్పీ కార్యాలయంలో శుక్రవారం జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అరుంధతీయ మేధావుల సంఘం ఆధ్వర్యంలో..

జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా అరుంధతీయ మేధావుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్జీ కాలేజీ ఎదుట బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి భాషపాక చంద్రశేఖర్, బాకి యాదగిరి, సూరారం ఆంజనేయులు, అంజయ్య, డేవిడ్, మనిరాజ్, మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ టౌన్ : జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా శుక్రవారం పట్టణంలోని మర్రిగూడ బైపాస్‌లో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అన్నిమల్ల పురుషోత్తంరావు, కౌన్సిలర్లు బొజ్జ శంకర్, ఊట్కూరి వెంకట్‌రెడ్డి, అంబేద్కర్ జగ్జీవన్‌రామ్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షుడు కత్తుల సహదేవ్, బొజ్జ నాగయ్య, వెంకన్న, గోపి, దేవయ్య, చిట్టిబాబు, పాండు, జగ్జీవన్‌రామ్, శ్రీనివాస్‌రెడ్డి, అంజిబాబు, చంటి, ఎల్లేశం, లింగస్వామి పాల్గొన్నారు.

దళిత సంఘాల ఆధ్వర్యంలో..

ఎన్జీ కాలేజీ వద్ద జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి శుక్రవారం దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో బొర్ర సుధాకర్, కత్తుల షణ్ముఖ, కత్తుల మల్లేశం, కత్తుల జగన్‌కుమార్, సంహితరాణి, మహేష్, బీపంగి శంకర్, మైనం విక్రమ్, పెరిక కరణ్ జయరాజ్, కత్తుల జోగయ్య, పెరిక అంజయ్య, వంటిపాక యాదగిరి, బొల్లేటి ప్రభాకర్, కత్తుల యాదగిరి పాల్గొన్నారు.



నకిరేకల్ : జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వీరేశం



నల్లగొండ టౌన్: నివాళులర్పిస్తున్న చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు

నల్లగొండ క్రైం: జగ్జీవన్‌రామ్ జయంతిని ఎస్పీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఏఎస్పీ రాములునాయక్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీఎస్పీ రమేష్, శ్రీనివాసులు, సీఐ సైదులు, ఆర్ఐ సూరప్ప నాయుడు పాల్గొన్నారు.

ఎంజీయూలో..

నల్లగొండ రూరల్: మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని శుక్రవారం మహాత్మాగాంధీ యూనివర్సిటీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఎంజీయూ వీసీ గోపాల్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రేమ్‌సాగర్, ఎన్ఎస్ఎస్ అధికారులు వీరస్వామి, శ్రీనివాస్, సైదులు, హరి పాల్గొన్నారు.

కనగల్ : జగ్జీవన్‌రామ్ జయంతిని మండల కేంద్రంలో న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు శివలీల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కానుగు అశోక్, విజయ్‌కుమార్, సింగం రవి, అయితగోని వంశీ, సింగం కిరణ్, కానుగు విప్లవ్‌కుమార్, కడారి వంశీ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: భారత మాజీ ఉప ప్రధాని జగ్జీవన్‌రామ్ జయంతిని చిట్యాలలో వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెంలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా మహనీయుల విగ్రహాల నిర్మాణ వ్యవస్థాపక చైర్మన్ పోకల దేవదాసు కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెద్దకాపర్తి గ్రామంలో డీసీసీ ఉపాధ్యక్షుడు కందిమళ్ళ శిశుపాల్‌రెడ్డి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి, చేకూరి గణేశ్ మాదిగ, ఏర్పుల దామోదర్‌లు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాలలో కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు.



చిట్యాల: నివాళులర్పిస్తున్న దేవదాసు తదితరులు



నకిరేకల్ : నివాళులర్పిస్తున మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

నార్కట్‌పల్లి : జగ్జీవన్‌రామ్ జయంతిని మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ ఉమేష్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నకిరేకల్ : భారతదేశ చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచిపోయే గొప్ప వ్యక్తి బాబూ జగ్జీవన్‌రామ్ అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జగ్జీవన్‌రాం జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు మాచర్ల సైదులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత దైద రవీందర్, పూజర్ల శంభయ్య, మాజీ ఎంపీపీ చామల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కేవీపీఎస్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో సీపీఎం ఎంపీ అభ్యర్థి జహంగీర్, నాయకులు కందాల ప్రమీల, బొజ్జ చిన వెంకులు, రాచకొండ వెంకట్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వివిధ సంఘాల ఆధ్వర్యంలో..

నకిరేకల్‌లో వివిధ సంఘాల ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను జరుపుకున్నారు. డీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు బి.వెంకటేష్‌ం మండల అధ్యక్ష, కార్యదర్శులు యాకుబ్‌అలీ, పోతుల భూపాల్, సైదులు, ఎంఈఎఫ్ నాయకులు కందికంటి అంజయ్య, ఎర్ర వెంకటనారయణ, బందేల సైదులు, నగేష్, నర్సింహమూర్తి పాల్గొన్నారు.

కేతేపల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దారు మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసరావు, డీటీ దివ్య, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ చలపతి, ఏపీఓ రాంమోహన్, ఏపీఎం కస్తూరాజు సైదులు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నవీన్, మల్లేశ్వరి, గోవింద్, లక్ష్మణ్, ఇందిర, శాంతి ఉన్నారు.

మునుగోడు: జగ్జీవన్ రామ్ జయంతిని శుక్రవారం మునుగోడు జగ్జీవన్ రావు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పందుల రాజేష్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దర్శనం వేణు, పందుల అశోక్, పర్వతాలు, పోలె రాజు, దుబ్బ జెల్లయ్య, పోలె వెంకటేశ్వర్లు, కట్టెల సుఖేందర్, అక్కెనపల్లి సతీష్, సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ: జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీడీవో జి.చినమునయ్య, ఎంపీఓ రవికుమార్, పంచాయతీ కార్యదర్శులు యూసుబ్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



కట్టంగూర్ : ఎంపీడీఓ కార్యాలయంలో..



కనగల్ మండల కేంద్రంలో..



కేతేపల్లి: నివాళులర్పిస్తున్న పంచాయతీ సిబ్బంది



మునుగోడులో..



నల్లగొండ క్రైం: నివాళులర్పిస్తున్న ఏఎస్పీ



నివాళులర్పిస్తున్న ఎంజీయూ వీసీ



మర్రిగూడ : ఎంపీడీఓ కార్యాలయంలో ..



నార్కట్‌పల్లిలో..

నేడు బీఆర్ఎస్ ధర్నా

నల్లగొండ టూటౌన్ : నల్లగొండలోని పెద్ద గడియారం సెంటర్లో శనివారం నిర్వహించే ధర్నాకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో రావాలని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. వరి ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్, రూ.2 లక్షల రుణమాఫీ, పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25 వేల పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

చలివేంద్రం ప్రారంభం

చిట్యాల: మండలంలోని వట్టిమర్తి గ్రామంలో కెనరా బ్యాంకు ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం ఆ బ్యాంకు ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజశేఖర్ ప్రారంభించారు. కార్యక్రమంలో బ్యాంకు యూనియన్ సభ్యులు శ్రీను, స్వామి, మల్లయ్య, కరుణాకర్ పాల్గొన్నారు.

నూతన పంచాంగాన్ని ఆవిష్కరించిన మంత్రి



పంచాంగాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి

నల్లగొండ రూరల్: నల్లగొండ పట్టణంలోని ఆర్జాలబావి భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన క్రోధినామ సంవత్సర ఉగాది పంచాంగాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సేవా సంస్థ అధ్యక్షుడు సిరిప్రగడ శ్రీనివాస శర్మ, పోచంపల్లి రమణారావు, రుద్రాక్షి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలిగా కాశమ్మ

నల్లగొండ టూటౌన్: బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలిగా జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ నాయకురాలు రావెళ్ల కాశమ్మను నియమిస్తూ బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం కాశమ్మ స్థానిక బీజేపీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కాశమ్మను బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, బీజేపీ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి, కొండేటి సరిత, కంకణాల నివేదితరెడ్డి, సుధారాణి, కూతురు విజయ, సత్యవతి, అరుణ, భవానీ, జయశ్రీ సత్కరించారు.

అమరుల త్యాగాలు మరువలేనివి

నల్లగొండ టూటౌన్: జాతీయ వాదం కోసం ప్రాణాలు విడిచిన అమరుల త్యాగాలు మరువలేనివని బీజేపీ జాతీయ నాయకుడు మురళీధర్‌రావు అన్నారు. శుక్రవారం ఏబీవీపీ జిల్లా కార్యాలయంలో ఏబీవీపీ నాయకులు ఏచూరి శ్రీనివాస్, మన్యం చినమల్లారెడ్డి చిత్రపటాలకు ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. నూకల నరసింహారెడ్డి, నాగం వర్షిత్‌రెడ్డి, నన్నూరి రాంరెడ్డి, మాదగోని శ్రీనివాసగౌడ్, శానంపూడి సైదిరెడ్డి, బండారు ప్రసాద్ పాల్గొన్నారు.

కాటన్ వస్త్రాలయం ఏర్పాటు అభినందనీయం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ రూరల్ : పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో రామ్‌రాజ్ కాటన్ వస్త్రాలయాన్ని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుభకార్యాలకు వస్త్రాలను కొనుగోలు చేయడం కోసం హైదరాబాద్ లాంటి దూర ప్రాంతాలకు వెళ్లకుండా నల్లగొండ పట్టణంలోనే కాటన్ వస్త్రాలయాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాకేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీకి మరోసారి అవకాశం ఇవ్వండి



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సైదిరెడ్డి

నల్లగొండ టూటౌన్: ప్రపంచ దేశాల్లో భారత్‌ను అగ్రగామిగా నిలిపిన నరేంద్రమోదీ మూడోసారి ప్రధానమంత్రి కావడానికి బీజేపీకి మరో అవకాశం ఇవ్వాలని బీజేపీ నల్లగొండ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం నల్లగొండలోని ఎన్జీ కళాశాల మైదానంలో వాకర్స్‌ను కలిసి తనకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బీజేపీ గెలువబోయే 400 ఎంపీ సీట్లలో నల్లగొండ కూడా ఒకటి ఉండేలా తనను ఆశీర్వదించాలని కోరారు. వాకర్స్ సభ్యులు గుండెబోయిన లింగయ్య, ప్రతాప్‌రెడ్డి, గోవర్ధన్, జగన్మోహన్‌రావు, సంజీవరెడ్డి, చింతపల్లి వెంకన్న, బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి, నలగొండ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ బండారు ప్రసాద్, దాయం భూపాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కంకణాల నాగిరెడ్డి, బొజ్జ నాగరాజు, గుర్రం వెంకన్న పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలి

చండూరు : గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా తగిన చర్యలు చేపట్టాలని జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం అధికారులకు సూచించారు. వైస్ ఎంపీపీ అవ్వారి గీతాశ్రీనివాస్ అధ్యక్షతన శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. అవసరమైతే అద్దె బోర్లు తీసుకుని ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. విద్యుత్ కోతలు లేకుండా తగిన చర్యలు చేపట్టాలని విద్యుత్ అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తగిన సదుపాయాలు ఉండేలా చూడాలన్నారు. ఎంపీపీ పల్లె కళ్యాణిపై అవిశ్వాసం నెగ్గడంతో వైస్ ఎంపీపీ అవ్వారి గీత సమావేశానికి అధ్యక్షత వహించారు. సమావేశంలో ఎంపీడీఓ అనురాధ, గౌరిగె సత్తయ్య, చేపూరి యాదయ్య, పెండోట వెంకటమ్మ, కావలి మంగమ్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జెడ్పీటీసీ వెంకటేశం

హామీలు అమలు చేయకుండా పరిపాలిస్తున్న కాంగ్రెస్

- భువనగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్

చిట్యాల: కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి, ప్రతిపక్ష నాయకుల ఫోన్ల ట్యాంపింగ్ పేరుతో ప్రజలను తప్పుదోవపట్టిస్తూ ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ ఆరోపించారు. చిట్యాల మున్సిపాలిటీలోని ఒకటి, ఆరు వార్డుల్లో శుక్రవారం 'పల్లె పల్లెకు మోదీ–బస్తీ బస్తీకి మోదీ' కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా వార్డులో కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో ఆయన మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే పరోక్షంగా కాంగ్రెస్ పార్టీకి లాభం జరుగుతుందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తాను డాక్టర్స్ జేఏసీని ఏర్పాటు చేసి అనేక పోరాటాలు చేశానని, భువనగిరి ఎంపీగా పనిచేసిన ఐదేళ్ల కాలంలో నియోజకవర్గంలో రూ.9 వేల కోట్ల నిధులతో ఎయిమ్స్, హైవేలు, వృత్తి నైపుణ్య కేంద్రాలు, ప్రాజెక్టులకు నిధులు తెచ్చానన్నారు. తనను మరోమారు ఎంపీగా గెలిపిస్తే ప్రజాప్రతినిధిగా నిస్వార్థంగా సేవలందిస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించి మరోసారి నరేంద్రమోదీకి మద్దతుగా నిలిచి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ మైల నర్సింహ, బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి కంబాలపల్లి సతీష్‌కుమార్, బీజేపీ చిట్యాల మున్సిపల్ కమిటీ అధ్యక్షుడు కూరెళ్ల శ్రీను, ప్రధానకార్యదర్శి గంజి గోవర్ధన్, కన్నెబోయిన మహాలింగం, పల్లె వెంకన్న గౌడ్, మాస శ్రీనివాస్, గుండాల నరేష్‌గౌడ్, గరిషె రవికాంత్, కూనూరు సంజయ్‌దాస్‌గౌడ్, జయారపు రామకృష్ణ, మురళీకృష్ణ, నాగరాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బూర నర్సయ్యగౌడ్

ప్రారంభాలు సరే.. కొనుగోళ్లు ఎప్పుడు ?



మునుగోడు కొనుగోలు కేంద్రంలో ధాన్యం రాశులు

మునుగోడు: యాసంగి సీజన్‌లో రైతులు సాగుచేసిన వరి పంట చేతికి రావడంతో ఆ ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు మునుగోడు మండలంలో నాలుగైదు రోజుల క్రితం అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కానీ ఆ కేంద్రాల్లో నేటికీ రైతులు తీసుకొచ్చిన ధాన్యం తూకం వేయడం లేదు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలవ్యాప్తంగా వివిధ గ్రామాల్లో మొత్తం 12 కేంద్రాలను మండల అధికారులు ప్రారంభించారు. అందులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో 4, ఐకేపీ ఆధ్వర్యంలో 5, ఎఫ్.బీ.ఓ ఆధ్వర్యంలో 3 కేంద్రాలు ప్రారంభమయ్యాయి. ఒక్కో కేంద్రంలో దాదాపు 50 నుంచి100 మంది వరకు రైతులు ధాన్యం తీసుకొచ్చి రాశులు పోసుకున్నారు. కానీ ఏ ఒక్క కేంద్రంలో కూడా ధాన్యం తూకం వేయలేదు. పార్‌బాయిల్డ్ మిల్లుల నుంచి గోనే సంచులు సరఫరా చేయని కారణంగా తూకం వేయలేకపోతున్నామని సంబంధిత కేంద్రాల నిర్వాహకులు చెబుతున్నారు. అయితే శుక్రవారం నాలుగైదు కేంద్రాలకు గోనె సంచులు సరఫరా చేశామని స్థానిక మిల్లు యజమానులు చెబుతున్నారు. అయినా ఆ కేంద్రాల్లో కూడా ధాన్యం తూకం వేయకుండా సంబంధిత నిర్వాహకులు కాలయాపన చేస్తున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని వెంటనే ధాన్యం తూకం వేసేలా చర్యలు తీసుకోవాలని మండలంలోని పలువురు రైతులు కోరుతున్నారు.

చిన్న పత్రికల జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

నల్లగొండ టౌన్ : ప్రభుత్వం చిన్న పత్రికల జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని గార్లపాటి కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం స్మాల్ అండ్ మీడియం డైలీ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నల్లగొండలోని చిన్న పత్రికల సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం కృష్ణారెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు కంది సూర్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు పిట్టల రామకృష్ణ, వెన్నమళ్ళ రమేష్‌బాబు, గంగాదరి వెంకటేశ్వర్లు, ఏ.మదనాచారి, వి.సుభాష్ రెడ్డి, సుధీర్‌కుమార్, దోసపాటి ముత్తయ్య అన్నెబోయిన మట్టయ్య, వేముల వెంకటేశ్వర్లు, మధు, శోభన్ బాబు, కొండ నరసింహ స్వామి పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

చిట్యాల: గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అమెరికా తెలుగు అసోసియేషన్ అధ్యక్షుడు బి.మధు, డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్‌రెడ్డి అన్నారు. గుండ్రాంపల్లి గ్రామంలో ఏసిరెడ్డి శ్రీరాంరెడ్డి, ఏసిరెడ్డి కృపాకర్‌రెడ్డి జ్ఞాపకార్థం చెన్నై శంకర్ నేత్రాలయ వైద్య బృందం, అమెరికా తెలుగు అసోసియేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి శుక్ల వైద్య పరీక్షల శిబిరాన్ని శుక్రవారం వారు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఈ వైద్యశిబిరంలో అవసరమైన వారికి ఉచితంగా అత్యాధునిక వైద్య పరికరాలతో కంటి శుక్ల ఆపరేషన్లు చేస్తారని, ఉచితంగా మందులు కూడా అందజేస్తారని తెలిపారు. కార్యక్రమంలో అమెరికా తెలుగు అసోసియేషన్ ప్రతినిధులు కరుణాకర్‌రెడ్డి, గౌతమ్ రెడ్డి, అనిల్‌రెడ్డి, కిరణ్‌రెడ్డి, శ్రీధర్, వైద్యులు శంకర్, అభిదత్, అభిశిక్త తదితరులు పాల్గొన్నారు.



కంటి వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్